క్లుప్తంగా

ఆయుర్వేద వైద్య శిబిరం



డిచ్‌పల్లి: మండలంలోని బీబీపూర్ గ్రామంలో సోమవారం ఆయుర్వేద వైద్య పితామహుడు చరకమహర్షి జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అంతకుముందు చరకమహర్షి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ స్వరూప ఆయుర్వేద కరదీపకను ఆవిష్కరించారు. అనంతరం వైద్యులు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వైద్యురాలు మాధవి, మురళి, మహాలక్ష్మి, ఉప సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ రహదారుల పరిశీలన

నిజామాబాద్‌నాగారం:నిజామాబాద్‌లో ఆర్ అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల పనులను సోమవారం హైదరాబాద్ నుంచి క్వాలిటీ కంట్రోలర్ చీఫ్ ఇంజనీర్(సీఈ) సతీష్ ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. నగరంలో మాధవనగర్ ఆర్‌వోబీ, బైపాస్‌రోడ్డు, ఆర్మూర్‌లోని ఆర్‌వోబీ తదితర పనులను పర్యవేక్షించారు. జిల్లా ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఈఈ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమాన్ని పట్టించుకోవాలి



నిజామాబాద్‌నాగారం: ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధుల సంక్షేమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. నాందేవ్‌వాడలోని సంఘ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా వృద్ధులు, మహిళలు రైల్వే ప్రయాణాలలో పొందుతున్న రాయితీలను కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, వాటిని తక్షణమే పునరుద్ధరించాలన్నారు. సంఘ ప్రతినిధులు దత్తాత్రేయరావు, మదన్‌మోహన్, జార్జ్, ప్రసాదరావు, వీరయ్య, హనుమాండ్లు, సాయిలు, భోజరావు ఉన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి



నిజామాబాద్‌నాగారం: బాల కార్మిక వ్యవస్థ కోసం ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన అవన్ని చెత్తకుప్పల పాలవుతున్నాయని, ప్రభుత్వం బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని తెరవే జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు. వినాయక్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. అనేక మంది పిల్లలు ఇటుక బట్టీల్లో, టీ హోటళ్లలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారిని కాపాడాలని కోరారు. సంఘ సభ్యులు గఫూర్ శిక్షక్, బాబురావు తదితరులున్నారు.

నియామకం



రామర్తి గోపి

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ యూత్ ఇన్‌చార్జిగా రామర్తి గోపి నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ అధిష్టానం సోమవారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన



నిజామాబాద్ సిటీ: ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న వ్యక్తికి మొట్టమొదట అందించవలసిన సీపీఆర్ చికిత్స విధానంపై సోమవారం ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులకు రోటరీ సభ్యుడు, చిన్నపిల్లల వైద్యుడు శ్రీశైలం అవగాహన కల్పించారు. నగరంలోని రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శ్రీశైలం మాట్లాడారు. ప్రాణాపాయ స్థితిలో పడిపోయిన వ్యక్తిని మొదటగా సురక్షితమైన ప్రాంతానికి తరలించి వారిని వెల్లకిలా పడుకోబెట్టి ఛాతి మధ్య భాగంలో ఉన్నటువంటి ఎముకపై బలంగా 30 సార్లు నొక్కి రెండు సార్లు శ్వాసను అందించడం ద్వారా మొదటి నిమిషంలో చేసే సీపీఆర్‌తో 90 శాతానికి పైగా మరొక జన్మను ప్రసాదించే ఆవశ్యకత ఏర్పడుతుందని అన్నారు. క్లబ్ ఇన్‌చార్జి అధ్యక్షుడు, ట్రైనర్ ఆకుల అశోక్, డాక్టర్ కౌలయ్య, క్లబ్ ప్రతినిధులు ప్రసన్నకుమారి, రాజ్ కుమార్ సుబేదార్, ధన్‌పాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు



సిరికొండ మండల కేంద్రంలో..



ధర్పల్లిలో..



బోర్గాం(పి)లో పుట్ట వద్ద నాగేంద్రుడికి పాలు పోస్తున్న భక్తులు

సిరికొండ:ధర్పల్లి:నిజామాబాద్ సిటీ: మోపాల్/డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో సోమవారం నాగపంచమి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో మహిళలు స్థానిక ఆలయాలు, పుట్టల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పుట్టలో పాముల కోసం పాలు పోశారు. నాగ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. వివిద ప్రాంతాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు కళ్లు కడిగి ఆశీర్వదించారు. అంతకు ముందు ఉదయం అన్ని మండలాలు, గ్రామాల్లో విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ సహా పలు హిందూ సంస్థల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేశారు. సిరికొండ మండలంలోని లొంక శైవక్షేత్రంలో గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.



సారంగపూర్‌లో..



జక్రాన్‌పల్లిలో..



నగరంలో ఆవుపాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

తెయూలో మూట్‌కోర్టు పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో సోమవారం లా ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సోమవారం మూట్‌కోర్టు పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షలు ఈ నెల 25వరకు కొనసాగుతాయని ప్రిన్సిపాల్, హెచ్‌వోడీ ప్రసన్నరాణి తెలిపారు. పరీక్షలకు ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా జిల్లాకు చెందిన సీనియర్ అడ్వకేట్ రామాగౌడ్, ఇంటర్నల్ ఎగ్జామినర్‌గా స్రవంతి వ్యవహరించారు. బీవోఎస్ చైర్‌పర్సన్ జెట్లింగ్ ఎల్లోసా, అకడమిక్ కన్సల్టెంట్ నాగజ్యోతి, న్యాయ విద్యార్థులున్నారు.



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్, సీనియర్ అడ్వకేట్ రామాగౌడ్

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతుల కారణంగా నగరంలో డీ–5 సెక్షన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ముబారక్‌నగర్ పరిధిలోని వీపీఎస్ స్కూల్,ఆర్టీసీ స్కూల్, ఏకశిలానగర్, పెద్దమ్మ ఆలయం రోడ్డు ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోడు పట్టాలు ఇప్పించాలి

సుభాష్‌నగర్: మోపాల్ మండలంలోని కాల్పోల్ గ్రామంలో 140 మందికి పోడు భూమి పట్టాలు ఇప్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు ప్రజావాణిలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ.. మండలంలోని కాల్పోల్, ముదక్‌పల్లి, తిమ్మాపూర్, సిర్‌పూర్ గ్రామశివారులో భూమిని 30 ఏళ్లుగా సాగు చేసుకున్నామని తెలిపారు. 2021లో అటవీశాఖ అధికారులు బలవంతంగా స్వాధీనం చేసుకుని, మొక్కలు నాటారని పేర్కొన్నారు. ప్రస్తుతం తాము కబ్జాలో లేమని నివేదిక పంపడం వల్ల పట్టాలు రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. భూమిలో సాగు చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుంటున్నారన్నారు. ఆ భూమి తప్ప వేరే భూమి లేదని, వెంటనే భూమిని పట్టాలు ఇప్పించాలని వారు కోరారు.



కలెక్టరేట్‌కు తరలివచ్చిన కాల్పోల్ గ్రామస్తులు

ఎమ్మెల్సీ కవితను కలిసిన రాజేశ్వర్‌రావు



నిజామాబాద్‌నాగారం: ఎమ్మెల్సీ కవితను సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ రాజేశ్వర్‌రావు కలిశారు. తన ప్రమాణస్వీకారానికి హాజరు కావాలని కవితను కోరారు. జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సర్వారావు, సత్యంరావులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు



ఇందల్వాయిలో..





సిరికొండలో నృత్యాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు.. రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద..

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/సిరికొండ/ధర్పల్లి/జక్రాన్‌పల్లి/ఇందల్వాయి/నిజామాబాద్ నాగారం/డిచ్‌పల్లి/నిజామాబాద్ సిటీ: రాబోయే ఎన్నికల సందర్భంగా బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మరోసారి టికెట్ కేటాయించడంపై బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ అభ్యర్థిగా బిగాల గణేశ్‌గుప్తాను సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిధిలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, పటాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుతూ సంబురాలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలపారు. రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను 70వేల మెజార్టీతో గెలిపించుకోవాలని నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మేయర్ దండు నీతూకిరణ్ ఆధ్వర్యంలో టపకాయలు కాలుస్తూ, నృత్యాలు చేస్తు సంబురాలు చేసుకున్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రత్యేకంగా సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే బిగాల కలిశారు. పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు.



నిజామాబాద్ నగరంలో..



డిచ్‌పల్లిలో..



కాలూర్ గ్రామంలో..

సంక్షిప్తం

పాఠశాల అభివృద్ధికి విరాళం

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం సోమవారం అలిశెట్టి రమేష్ అనే వ్యక్తి రూ.10వేల విరాళాన్ని అందజేశారు. ఎస్‌ఎంసీ చైర్మన్ గడ్డం రాజారెడ్డి, సర్పంచ్ చంద్రకళ బాల్‌కిషన్, ఎంపీటీసీలు గంగారెడ్డి, తలారి మరియా సతీష్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల సర్వే

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో సోమవారం అధికారులు గృహలక్ష్మి దరఖాస్తుల సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్లి వివరాలు పరిశీలించారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ బ్రహ్మనందం, పంచాయతీ కార్యదర్శి భరత్‌కుమార్, సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కాంట్రాక్టర్స్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరందును మున్సిపల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మున్సిపల్ పరిధిలో చేస్తున్న పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, ప్రతినిధులు పాల్గొన్నారు.

అనాథ శవాలకు అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఇటీవల ఇద్దరు అనాథలు మృతిచెందారు. దీంతో సోమవారం ఆ అనాథ శవాలకు దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో ఇందూరు యువత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో 3వ టౌన్ ఎస్సై ప్రవీణ్ అనుమతితో అంత్యక్రియలు నిర్వహించారు. అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సాయితేజ ఉన్నారు.

నుడా చైర్మన్ సంజీవ్‌రెడ్డికి సన్మానం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఇటీవల నుడా చైర్మన్‌గా నియమితులైన ఈగ సంజీవ్‌రెడ్డిని సోమవారం తన నివాసంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సన్మానించారు. రెడ్డి సంక్షేమ సంఘానికి స్థలం ఇప్పించాలని సభ్యులు కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

భూకబ్జాపై ఫిర్యాదు

ఖలీల్‌వాడి: రెంజర్ల మండలంలోని నీలా గ్రామంలోని సర్వే నెంబర్ 745లోని స్మశాన వాటికకు చెందిన భూమిని సర్పంచ్ లలిత భర్త రాఘవేందర్ ఆక్రమించుకున్నాడని గ్రామానికి చెందిన వెంకటరమణ ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్మశాన వాటికను ఆక్రమించకుండా చూడాలని వారు ఫిర్యాదులో తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్‌ఆర్ భవన్‌లో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కల్పించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు దేవిక, పవన్, సునీల్, వంశీ, నిఖిల్, రంజిత్ పాల్గొన్నారు.

బీజేపీ విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎస్ మునిరాజు

సుభాష్‌నగర్: బూత్‌స్థాయి కార్యకర్తలందరూ కష్టపడి బీజేపీ విజయానికి కృషి చేయాలని బెంగుళూరు నార్త్ దాసరహెల్లి ఎమ్మెల్యే ఎస్ మునిరాజు పేర్కొన్నారు. నగరంలోని ఖిల్లా రామాలయ మండపంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బూత్‌స్థాయిలో బలోపేతమైతే పార్టీ బలంగా ఉంటుందన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో అభివృద్ధి శూన్యమని, గుంతలమయమైన రోడ్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, పేదలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు ఇల్లెందుల మమతా ప్రభాకర్, మెట్టు విజయ్, నాయకులు బంటు రాము, నాగరాజు, నారాయణ యాదవ్, పవన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

‘29న చలో హైదరాబాద్’

సుభాష్‌నగర్: కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐఎఫ్‌టీయూ పిలుపు మేరకు ఈనెల 29న ‘చలో హైదరాబాద్’ కార్యక్రమం చేపట్టినట్లు ప్రగతిశీల కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మోహన్, మిల్లు హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం నగరంలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో మహాధర్నాకు సంబంధించి గోడప్రతులు ఆవిష్కరించారు.

మట్టి గణపతుల తయారీపై శిక్షణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోటగల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం మట్టి వినాయకుల తయారీపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణకు చేయవల్సిన పనులు, మట్టి వినాయకుల ప్రయోజనాలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే నా జీవితం అంకితం



ధర్పల్లి: బీఆర్‌ఎస్ పార్టీలో ఒక కార్యకర్తలా, ఒక సైనికుడిగా పనిచేసి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ నా జీవితాన్ని అంకితం చేస్తానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు ధర్పల్లి జెడ్పీటీసీ జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. తనకు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు కోరుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకొని వారి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మూడోసారి ఎమ్మెల్యే టికెట్ దక్కడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో మరోసారి గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలి

సుభాష్‌నగర్: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించి, సౌకర్యాలు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై గొంతెత్తితే అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విఘ్నేష్, ఉపాధ్యక్షుడు మహేష్, నాగరాజు, సహాయ కార్యదర్శులు విశాల్, దీపిక, జవహర్, అరవింద్, అభిషేక్, గణేష్, శివ, ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలను విస్మరిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం

ఖలీల్‌వాడి: బీసీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరిస్తుందని, వచ్చే ఎన్నికలలో బీసీలు తగిన గుణపాఠం చెబుతారని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజనరేంద్రగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో సోమవారం జిల్లాలోని 31మంది మండల అధ్యక్షులకు నియామక ప్రతాలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విభజించి, కేవలం కొన్ని కులాలకు రూ. లక్ష మరి కొన్ని కులాలను పట్టించుకోవడం లేదన్నారు. అధికార పార్టీ నేతలే ప్రభుత్వ పథకాలు పొందుతున్నారన్నారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమర్తి గోపి, విపుల్ గౌడ్, యెండల కిషన్, నరేంద్ర సింగ్, ఆకుల మహేందర్, భాస్కర్, రవీందర్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,750	వెండి (కిలో)	75,200
22 క్యారెట్స్	56,447	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	45	60
బీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	25	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జైలర్(తెలుగు)- 1.10,4.20,7.30, 10.40
స్క్రీన్-2 గదర్-2(హిందీ)-10.20,7.30
భోళాశంకర్(తెలుగు)-1.30,4.20 10.30
స్క్రీన్-3 గదర్-2(హిందీ) -1.10,4.20,10.30
భోళాశంకర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 డీడీ రిటర్న్స్(తెలుగు)-10.00
రఘువరన్-బిటెక్(తెలుగు)-12.45
జైలర్(తెలుగు)-3.35
గదర్-2(హిందీ) -9.45
స్క్రీన్-2 గదర్-2(హిందీ)-12.00
జైలర్(తెలుగు)- 3.35,6.35,10.00
స్క్రీన్-3 జైలర్(తెలుగు)- 10.00
ఫిజ్జా 3 ది మమ్మీ(తెలుగు)-1.25
బ్లూ బీటల్(ఇంగ్లీష్)-4.25,10.30
యోగి(తెలుగు)-7.15
స్క్రీన్-4 బ్లూ బీటల్(తెలుగు)-10.10
ప్రేమ్‌కుమార్(తెలుగు)-1.00
భోళా శంకర్(తెలుగు) -4.10
మిస్టర్ ప్రెగ్నెంట్(తెలుగు)-7.30
ఓఎంజీ-2(హిందీ)-10.30

దేవి రఘువరన్-బిటెక్(తెలుగు)- 8.00,2.15
యోగి(తెలుగు)- 6.00, 9.15
నటరాజ్ గదర్-2(హిందీ)
లలితామహల్ భోళా శంకర్(తెలుగు)
విజయ్ జైలర్(తెలుగు)